
# మేడి పండు

శ్రీమతి ఇంగువ అన్నపూర్ణ

చాలామంది మగవాళ్ళలాగే నాకూ ఓ దుర్గుణం వుంది. అదేమిటంటే - ఏ పత్రిక ముఖచిత్రం మీదైనా ఏ అందాల తారగానీ కనిపిస్తే వెంటనే బూతు పదాలు రావడం- ఈ అలవాటు నా ఒక్కడికే వున్నట్టు తిడుతుంది నా భార్యామణి.

పైకి చెప్పకోరుకానీ నూటికి 85 శాతం మగవాళ్ళు నా లాంటి వాళ్ళేనంటే నమ్మరు. కేవలం సినిమా తారల బొమ్మలు చూసినప్పడే కాదు; రోడ్డు మీద ఏ కాస్త నదురుగా వున్న అమ్మాయి కనిపించినా... కాస్త షోకులాడి అయితే మరీను, అలాంటి మాటలు దొర్లుతాయి.



నా ఈ అలవాటును మాన్పించాలని మా ఆవిడ ఎన్నో ప్రయత్నాలు చేసింది. ఇంకా చేస్తూనే వుంది.

"మీ ఇంట్లో అంతా చదువుకున్నవారే కదా, ఇంత సంస్కారరహితంగా మాట్లాడడం ఎలా అబ్బింది మీకు?" అని సూటిగా ప్రశ్నించేది.

చదువుకీ, సంస్కారానికి సంబంధం వుందని భ్రమించే ఆమెను చూస్తుంటే నా అనుభవం జ్ఞాపకం వచ్చేది.

మా నాన్న ఓ పెద్ద కంపెనీలో ఎం.డి. తర్వాత స్థానంలో వున్న డైరెక్టర్. అంటే ఆయునదెంత బాధ్యతాయుతమైన పదవో గ్రహించవచ్చు. అప్పడప్పడు కంపెనీ పనులమీద వారం, పది రోజులు కాంప్‌కి వెళ్ళడం కూడా కద్దు. ఆయన ఊర్నించీ వచ్చాక ఆయున సూట్‌కేసు తీసి బట్టలు సర్దడం మా అమ్మ చేసే పని. అలా ఒకసారి ఆయున కాంప్ నుంచి రాగానే ఏం తెచ్చారో చూద్దామనే కుతూహలంతో నేను సూట్‌కేస్ తెరిచి వెతుకుతుండగా కొన్ని పుస్తకాలు కన్పించాయి. అవేమిటో అట్టల మీద బొమ్మలు చూడగానే అర్థమయింది. లోపలి పేజీలు తిరగేసి చూశాను. అన్నీ బూతుబొమ్మలే. అలాంటి పుస్తకాలతో ఈ వయుసులో నాన్నకేం పని అని ఆశ్చర్యపోయాను. ఆ పుస్తకాల లోపలి బొమ్మలు

చూస్తుంటే ఏదో వికారం లాంటిది కలగడం ప్రారంభమయింది నాలో. ఎవరూ చూడకుండా ఆ పుస్తకాన్ని నా పెట్టెలో దాచేశాను, చదివి మళ్ళీ సూట్‌కేసులో పెట్టేయొచ్చని. అప్పటికి నాకు పది హేనేళ్ళు...

ఎదిగిన కొడుకులు, కూతుళ్ళు ఇంట్లో వున్నప్పుడు 'బ్లూ మేగజైన్స్' తేకూడదనే జ్ఞానం మా నాన్నకి ఎట్లా లేదో, అలాగే పిల్లల ముందు బూతు పదాలు ప్రయోగించరాదనే జ్ఞానం మా అమ్మకు లేదు. మనుషుల స్వరూపాల్ని చూసి, స్వభావాల్ని అంచనా వేయగలమని భావించేవాళ్ళు మా అమ్మని, నాన్నని చూస్తే తప్పకుండా పప్పులో కాలేయవలసిందే.

ఆ మధ్య ఒక ఆణిముత్యం లాంటి పాట విన్నాను... "తీపి రాగాల కోయిలమ్మకు నల్ల రంగు అలమినవాడి నేది కోరేది..." అంటూ పాడుతుంటే నాకు చటుక్కున మా అమ్మ జ్ఞాపకాని కొచ్చింది. పైన కవి చేసిన నిందాస్తుతి మా అమ్మ పట్ల బాగా సరిపోతుంది అనుకున్నాను. మా నాన్న ప్రక్కన మా అమ్మ నడిచి వెళ్తుంటే అందరూ అలా కళ్ళప్పగించి నిలబడిపోవలసిందే- ఈ వయసులో కూడా రబ్బరు బొమ్మలా ఎంత అందంగా వుంది అని. కానీ... నోరు విప్పిందంటే అంతే సంగతులు. మీకు 'శావుల్ దప్పి' మూర్ఛ కూడా వస్తుంది. పుంజాలు తెంపుకుని పారిపోవాలని చూస్తారు.

ఇలాంటి బ్యాక్‌గ్రౌండ్ స్టోరీ వున్న ఇంట్లో మగపిల్లలు తప్పకుండా నాలాగే తయారవుతారు. పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయనుకోండి. ఆవిడ రియాక్షన్ ఇలా వుంటుంది...

"లం... కొడుకుల్లారా... తేరగా తిండి తెగతిని అడ్డగాడిదల్లా బలిసిపోయారు. చదువుకోడానికి నిద్ర, బద్ధకం. సినిమాలకు పొమ్మంటే తయారు. మీకిలా మంచి మాటలతో బుద్ధిరాదు..." అంటూ అష్టోత్తరం చదివేది.

ఏ ఇంట్లో అయినా తల్లిదండ్రుల ప్రభావం పిల్లల మీద పడుతుంది అనడానికి నేనే నిదర్శనం. బయటికి వెళ్తే సూటు-బూటు తొడిగి, అందం, హుందాతనం మూర్తీభవించినట్టుండే నాన్న, పార్టీలకు ఫంక్షన్లకు దొరసానిలా తయారై, మగవాళ్ళతో సమానంగా తనూ డ్రింకు తీసుకుంటూ, మగవాళ్ళ మీద చేతు లేసి, చనువుగా భుజం చరిచి మాట్లాడుతూ,'సెంటరాఫ్ ఎట్రాక్షన్ అనిపించుకునే' అమ్మ... ఇంటికి రాగానే డ్రెస్ మార్చినంత తేలిగ్గా సంస్కారాన్ని విడిచేస్తారు. బయట కనపరిచే సంస్కారం, సభ్యత ఇంట్లో కూడా పాటిస్తే- నాలాంటి కొడుకులు నేనీ రోజు ప్రవర్తిస్తున్న విధంగా ప్రవర్తించరు అనుకుంటాను. నాలో పాతుకుపోయిన ఈ చెడ్డ అలవాటు నా భార్య ఎంత ప్రయత్నిస్తే మాత్రం త్వరగా పోతుంది?

* * *

మధ్యాహ్నం భోజనం చేసి, వక్కపొడి నములుతూ ఈజీచెయిర్లో వాలానో లేదో ఫోను మోగడం మొదలెట్టింది. సుధ వంటింట్లో వుంది. పిల్లలు



"ఒరేయ్ చంద్రకాంత్ నీవు అందరితో జోకులు, కథలు వ్రాశానని చెబుతున్నావట ఇంతకీ ఏ పుస్తకంలో అచ్చయ్యాయిరా?" అడిగాడు మిత్రుడు రవికాంత్.

"గిన్నిస్ బుక్‌లో" తక్కున జవాబిచ్చాడు చంద్రకాంత్.

పి. రమేశ్ బాబు

అందుబాటులో లేరు. నేనే విసుక్కుంటూ వెళ్ళి రిసీవర్ ఎత్తాను.

"హలో..."

"హలో... ఆదిత్యేనా మాట్లాడేది" అది అక్క గొంతు.

"ఆ- నేనే. ఏమిటిలా ఫోను చేసావు" అడిగాను నవ్వు తెచ్చుకుని.

"నువ్వొకసారి వస్తావా?"

"ఈ రోజా?"

"ఇప్పుడే"

"అర్జంటా?"

"అవును"

"సరే. వస్తున్నాను పది నిమిషాలలో"

"ఆదిత్యా, ఒక మాట"

"చెప్పు"

"సుధని తీసుకురావద్దు"

నా భ్రుకుటి ముడిపడింది "ఏం?"

"వివరాలు తర్వాత చెప్తాను. ముందు రా" అనేసి ఫోను పెట్టేసింది.

సుధకి చెప్పి బయలుదేరాను కారు తీసుకుని.

దారి పొడుగునా ఆలోచిస్తూనే వున్నాను. అంత కొంపలు మునిగిపోయేటంతటి ఉపద్రవం ఏం వచ్చిందో! ఉన్నపళంగా రమ్మని పిలిచింది అక్క. మళ్ళీ బావ ఏమైనా కొంపమీదికి తెచ్చాడో ఏమో తెలియదు. ఇంతకు ముందే అక్క నాలుగైదుసార్లు చెప్పింది- బావ మళ్ళీ పెళ్ళిచేసుకుంటానని బెదిరిస్తున్నాడని. ఎలాగైనా అతనికి నచ్చచెప్పని బతిమాలుతోంది నన్ను. నేనేం చేయగలను ఇలాంటి విషయాల్లో? ఎవరి కాపురం వాళ్ళు బాగుచేసుకోవలసిందే తప్ప మూడో వ్యక్తి ప్రమేయం ఏం సమంజసంగా వుంటుంది? బెదిరించినంత తేలిక కాదులే రెండో పెళ్ళి చేసుకోవడం. అందుకు చట్టం ఎలానూ ఒప్పుకోదు అని ధైర్యం చెప్పాను. కాగితం రాసివ్వు అన్నాడట. అక్కకసలే పౌరుషం ఎక్కువ. క్షణికావేశంలో రాసిచ్చినా ఇవ్వగలదు. ఫోనులో అక్క గొంతు చాలా కోపంగా వినిపించింది. తన అనుమతిని రాసిచ్చేసిందో ఏమో!

ఆలోచిస్తూనే చేరుకున్నాను అక్క ఇంటికి. కాంపౌండులో బావ కారు కనిపించలేదు. ఎవర్ని ఉద్ధరించడానికి వెళ్ళాడో. నల్ల అంబాసిడర్ కారు కనిపించింది లోపల. అంటే అమ్మా, నాన్నా కూడా వచ్చారన్నమాట. కారు లోపల పార్కుచేసి మెట్లెక్కి లోపలికి నడిచాను. హాల్లో సోఫాలో కూర్చుని వున్నారు నాన్న. ఏదో దీర్ఘాలోచనలో వున్నట్టు కళ్ళు మూసుకుని వెనక్కి వాలి వున్నారు. నా అడుగుల చప్పుడికి కళ్ళు తెరిచి చూశారు. ప్రక్క సోఫాలో అక్క కూర్చుని వుంది. దాని మొహం వాడిపోయి, కళావిహీనంగా వుంది. అమ్మ కనిపించలేదు.

"సరే నేను వెళ్తున్నాను. సాయంత్రం అమ్మా, నేను మళ్ళా వస్తాము. ఈ లోపల నువ్వేమీ తొందరపడకు" అనేసి లేచారు నాన్న. రెండు నిమిషాల తరువాత నాన్నకారు బయలుదేరిన శబ్దం వినిపించింది. నేను లేవలేదు. అక్క లోపలికి రాగానే అడిగాను.

"బావ ఎక్కడికి వెళ్ళాడు? ఈ వేళ సెలవు కదా ఇంట్లోవుంటాడనుకున్నాను"

నా మాటకు జవాబివ్వకుండా, "నన్నొక చోటికి తీసుకు వెళ్ళాలి. అందుకే నిన్ను రమ్మన్నాను. వస్తావా?" అన్నది అక్క.

ఎక్కడికని అడగలేదు నేను. ఇంత దూరం పిలిచింది అంటే తనే చెప్తుంది అనుకుని మౌనంగా బయలుదేరాను. అక్క ఇంత మౌనంగా, మూడీగా వుండడం నేనింతవరకు ఎరుగను. గల గల పారే సెలయేరా అనిపించే అక్క, ఇంత నిశ్శబ్దంగా వుండడం భరించ లేకుండా వున్నాను.

"కారు కుడి వైపుకు తిప్పు" వున్నట్టుండి అన్నది అక్క.

"ఇటెవరున్నారు?" అడిగాను ఆశ్చర్యంగా. అటు వైపు దాని అత్తగారి చుట్టాలు కానీ, మా చుట్టాలు కానీ లేరు. స్నేహితురాళ్ళు అసలే లేరు.

"లాయరు గారిల్లు"

ఉలిక్కిపడ్డాను. లాయరుగారితో ఏం పని అక్కకు?

"బావ లేకుండా నువ్వొక్కదానివే లాయరు దగ్గరికెందుకు వెళ్తున్నట్లు" అనడిగాను. ఆశ్చర్యం నుంచి తేరుకోకుండానే.

"నోటీసు ఇవ్వడానికి"

"ఎవరికి?"

"బావకు" అదిరిపడ్డాను. కారు సడన్ బ్రేకుతో ఆగింది. అక్క వైపు చూశాను. ఎటో చూస్తున్నది. ఆ కళ్ళలో లోకంలో వున్న దైన్యం, నైరాశ్యం గూడు కట్టుకున్నట్టు అనిపించింది.

"వివరాలు తీరుబడిగా చెప్తాను. ముందు త్వరగా పద" అక్క హెచ్చరికతో ఈ లోకంలోకొచ్చాను.

లాయరుగారి దగ్గర ఫార్మాలిటీస్ పూర్తిచేసుకుని బయటి కొచ్చేసరికి రెండు గంటలు పట్టింది. విడాకులు తీసుకోవడానికి అక్క చెప్పిన కారణాలు నాకు తెలిసినవే. కాకపోతే ఈ మధ్య బావ తిరుగుళ్ళు ఎక్కువవటమూ, నాన్ని వరుసలు మరచి ప్రవర్తించడమూ తను భరించలేకపోతున్నానని అక్క చెప్పినప్పుడు చాలా వ్యథ చెందాను. ఒక రక్తం పంచుకు పుట్టాము. తోబుట్టువు కష్ట సుఖాలు తెలుసుకుంటూ వుండాలనే ఇంగితం కూడా నాకు లేకపోయి నందుకు తిట్టుకున్నాను. ఈ రోజు వరకు అక్క కాపురం

గురించి నేను గొడవ చేయకపోవడానికి కారణం మా మన్నా [illegible] లేదని సరిపెట్టుకున్నా. అమ్మా నాన్న [illegible] పట్టించుకోలేదు?

దారిలో అదే మాట అడిగాను అక్కను.

''అమ్మా నాన్నల సంగతి నీకు తెలియనిది ఏముంది? డబ్బుతో పిల్లల అన్ని అవసరాలు తీర్చగలుగుతున్నాము అనుకున్నారు. అలాగే 'బయోలాజికల్ నీడ్' అయిన పెళ్ళి కూడా చేసేశారు. ముందు వెనుకలు విచారించకుండా పెళ్ళికి ముందే వాళ్ళ వదిన గారితో మీ బావకు సంబంధం వుండేదట. ఎవరెంత నచ్చ చెప్పినా వినలేదు. పెళ్ళి చేస్తేదారికొస్తాడని అనుకున్నారు.

నీకు గుర్తు వుండి వుంటుంది. నాన్న నాకు సేల్స్ ఆఫీసరు సంబంధం తెస్తే చేసుకోనన్నాను. ఎందుకో తెలుసా? సేల్స్ ఆఫీసర్లు నెలకు ఇరవయ్యయిదు రోజులు బయటే గడుపుతారు. ఇంటికి వచ్చి తనతో గడిపే ఆ వారం రోజుల ఆనందం కోసం భార్య ఎదురుచూస్తూ గడపాలి. ఆమె జీవితంలో ముప్పాతిక మూడొంతుల కాలం భర్త రాక కోసం నిరీక్షణలోనే గడిచిపోతుంది. పైగా అన్ని రోజులు బయటతిరిగే భర్త మడికట్టుకుని వుంటాడనే నమ్మకమూ వుండదు. తనకు దూరమయిన ప్రతిక్షణము అతను మరెవరితోనో గడుపుతున్నాడని వూహించుకుంటూ జీవితం నరకం చేసుకోవడం అవుతుంది. అందుకని ఆ సంబంధం వద్దన్నాను.

ఆ తరువాత డాక్టర్ సంబంధం తెచ్చారు నాన్న తన స్టేటస్‌కి తగినట్టు వుంటుందని. కాని చిన్నప్పటి నించి అత్తయ్యని చూసి వున్నాను. డాక్టర్ని చేసుకుని ఆవిడెంత బాధలు పడిందో. ఎప్పుడు హాస్పిటలు, రోగులు అని ఆవిడను మభ్యపెడుతూ ఆస్పత్రిలో నర్సుతో కాపురం వెలిగించేవాడనీ, అందుకే అత్తయ్యని పట్టించుకునేవాడు కాదని అందరూ చెప్పుకునేవారు. అందరు డాక్టర్లు అలా వుంటారని కాకపోయినా ఎందుకో డాక్టర్ని చేసుకుంటే నేను అత్తయ్య లాగా బాధపడాల్సి వస్తుందేమోనని భయపడి అదీ వద్దన్నాను.

చివరికి అతి జాగ్రత్తకి పోయి చూసుకుని అడుసులో కాలేశాను అని గ్రహించడానికి ఎక్కువ కాలం పట్టలేదు. పెళ్ళిలో ఆయన అందరితో కొత్త పాత భేదం లేకుండా కలుపుగోలుగా మాట్లాడుతుంటే చాలా సరదా మనిషి అని పొంగి పోయాను. ఆయన కలుపుగోలుతనం చూసిన అమ్మ కూడా మా పెళ్ళి రోజున ఆయన పక్కనే కూర్చుని అల్లుడి భుజం చరిచి జోకులేసి మాట్లాడుతుంటే, ఆయన సంగతేమో కాని వచ్చిన చుట్టాలందరూ ముక్కున వేలేసుకున్నారు. అమ్మ స్వభావం తెలుసుకాబట్టి మన కది తప్పుగా కన్పించలేదు.

కానీ అమ్మ చూపిన ఆ చొరవ, తెగువ చొరవ చూసి ఆయన చాలా సార్లు 'మీ అమ్మ భలే సరదా మనిషి' పదే పదే మెచ్చుకుంటుంటే అది పొగడ్డం అనే నేనూ భ్రమపడ్డాను. ఆయన సంగతి తెలిసిన తరు వాత కూడా. ఎందుకంటే మగవాడు బయట ఎంత మంది ఆడవాళ్ళతో సంబంధాలు పెట్టుకున్నా

అన్నయ్య కొట్టాడని ఇంటి పైకప్పు ఎగిరిపోయేలా ఏడుస్తున్నాడు నానిగాడు.

''ఒరేయ్ ప్రసాద్! తమ్ముణ్ణి అలా ఏడ్పించకపోతే వాడు అడిగింది కొని పెట్టవచ్చు కదా'' మందలించారు తల్లి దండ్రులు.

''వాడికి విరోధులు కావాలట'' కోపంగా చెప్పాడు ప్రసాద్.

పి. రమేశ్ బాబు

తల్లిని, అత్తగారిని ఒకే దృష్టితో చూస్తాడనే ఉద్దేశంతోనే -

కానీ కానీ... అక్క చెప్పడం ఆపి మౌనంగా వుండిపోయింది. అక్కవైపు చూశాను. వర్షించడానికి సిద్ధంగా వున్నాయి కళ్ళు. నా మనసులో అనుమాన బీజం నాటుకుపోయి మహా వృక్షమవడానికి సిద్ధంగా వుంది. తరువాత చెప్పమన్నట్టు చూశాను.

''నీకు తెలుసుగా ఆర్నెల్ల క్రితం మేమిక్కడికి ట్రాన్స్‌ఫరై వచ్చినప్పుడు ఇల్లు దొరికే వరకు అమ్మా వాళ్ళింట్లోనే వున్నాము. రెండు నెలలు. చాలా ఏళ్ళకు పుట్టింటికి వచ్చాననే సంతోషంతో నేనూ వారి విషయం పెద్దగా పట్టించుకోలేదు. వారు నాన్నతో కన్నా అమ్మతోనే ఎక్కువ చనువుగా వుండే వారు. అమ్మ ఎక్కడికి వెళ్ళాలనుకున్నా ఆయన తన కారులో తీసుకు వెళ్ళేవారు. నా ఎదురుగానే అమ్మతో ఛలోక్తులు విసరడం, దానికి ఆవిడ కూడా అలాగే రియాక్టవడం జరుగుతూ వుండేది. ఇదంతా నాన్న ఇంట్లో లేనప్పుడే జరుగుతున్నది అని తెలుసుకోవడానికి నాకు కొంత టైము పట్టింది. నేను ఎదురుగానే వున్నా వాళ్ళిద్దరూ నా ఉనికినే మర్చిపోయి నాకే సిగ్గు కలిగేలా ప్రవర్తించేవారు. అమ్మ బయటెంత సోషల్‌గా వున్నా, అల్లుడి విషయంలో కేవలం ఒక స్నేహితుడితో మాట్లాడినట్లే మాట్లాడుతున్నది తెమ్మని ఎంతగానో సరిపెట్టుకునేందుకు ప్రయత్నించేదాన్ని.

ఆ రోజు నాన్న 'క్యాంప్' కెళ్ళారు. వారం రోజుల వరకు రావని చెప్పారు. ఆ రాత్రి భోజనాలు కాగానే




పిల్లల్ని తీసుకుని బెడ్‌రూమ్‌లో పడుకున్నాను. ఆయన అమ్మ హాలులో కబుర్లు చెప్పుకుంటున్నారు. తమ్ముళ్ళతో మాట్లాడుతూ అలాగే ఎప్పుడో నిద్రలోకి జారిపోయాను. వున్నట్టుండి ఎందుకో అర్ధరాత్రి మెలకువ వచ్చింది. ప్రక్కన బెడ్ మీద ఆయన లేరు. హాలులోనే ఇంకా కబుర్లు చెప్పుకుంటున్నారేమో అనుకున్నాను. కానీ హాలులోంచి ఎలాంటి మాటలు విన్పించడం లేదు. లేచి హాలులోకి రాబోతుంటే అమ్మ బెడ్‌రూమ్‌లోంచి చిన్నగా గుసగుసలు వినిపించాయి. లోపల బెడ్ లైటు వెలుగుతున్నది. తలుపు ఓరగా వేసివున్నది. నాకు అనుమానం ఎక్కువైంది. గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి. నా గుండె కొట్టుకునే శబ్దం నాకే వినిపించసాగింది. గుండెను చిక్క బట్టుకుని తడ బడే అడుగులతో నిశ్శబ్దంగా లోపలికి తొంగిచూశాను. వాళ్ళిద్దరూ ఛ... ఛ... ఇంత ఘోరం ఏ తల్లీ తన కూతురి పట్ల తలపెట్టదు...

''నాన్నకు తెలుసా ఈ విషయం?' షాక్‌నించి తేరుకుంటూ అడిగాను. సిగ్గుతో, అవమానంతో నా ముఖం ఎర్రగా కందిపోయింది.

''తెలియదు. అందుకే విడాకులు తీసుకుంటున్నానని చెప్తే బాధపడ్డారు. ఆయన్ని మార్చడానికి ప్రయత్నించాలన్నారు. ఇంకో సంగతి తెలుసా ఆదిత్యా? ఈ రోజు అమ్మ వెళ్ళింది లేడీస్ క్లబ్బు మీటింగుకి కాదు. ఆయనతో కలిసి మలయాళం సినిమాకి వెళ్ళింది. నాకు వాళ్ళిద్దరి గురించి తెలిసిపోయిందని తెలిశాక కూడా వాళ్ళిద్దరితో మార్పు రాలేదు. అలాంటి మనుష్యులను ఏమనాలి? అత్తగారికి, భార్యకి తేడా తెలియని మనిషితో ఎలా కాపురం చేయాలి?

అక్కని ఇంటిదగ్గర దించేసి ఇంటికి బయలుదేరాను. ''ని కెలాంటి సహాయం ఈ విషయంలో కావాలన్నా నేనున్నానని మర్చిపోకు. అలాంటి వెధవతో కాపురం చేయడం కన్నా వాడు పోయాడనుకుని ఒంటరిగా జీవించడమే మంచిది. ఏ అవసరం వచ్చినా నన్ను గుర్తుపెట్టుకో'' అన్నాను వెళ్ళే ముందు.

నేను గేటు దాటుతుండగా అప్పుడే బావ కారు లోపలికి వస్తోంది. నాకు పలకరించ బుద్ధి కాలేదు.

ఇంక అక్కడ ఆగకుండా ఇంటిదారి పట్టాను. ఆలోచనలు... ఆలోచనలు... తల బద్దలైపోతున్నది. మనం వెళ్ళేది ఏ దారిలో? ఇదేనా ప్రగతి అంటే... కారు సడన్ బ్రేకుతో ఆగింది. కీచుమంటూ ఎవడో అడ్డం పడబోయి తప్పించుకున్నాడు. నా నోట్లోంచి అలవాటుగా వచ్చేసింది. తిట్టు ''లం... కొడకా... కళ్ళు కన్పించడంలా?'' అతడు తలొంచుకుని వెళ్ళిపోయాడు. అవమానంతో అతని మొహం కంది పోయింది. నాకు చెళ్ళున కొట్టినట్టయింది వెంటనే.

ఎన్నడూ తలెత్తని ప్రశ్న నాలోనించే బయలుదేరింది. ఈ అనుభవం ఎన్నడూ ఎదురు కాలేదు. ఎన్నోసార్లు పొగరుగా ఇలాంటి తిట్లు తిట్టాను. వాటి అర్థం ఆలోచించకుండా అవి మగవాళ్ళకు వర్తించేవనుకున్నాను. ఇప్పుడు ఆ తిట్లు వర్తించవలసింది నాకా? అతనికా? నాకా ? అతనికా? ●